స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు

జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి




# జమీన్‌రైతు




సంపుటి : 78 సంచిక 26 29-6-2007 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-

### బ్రహ్మణి స్టీల్స్ మీద ప్రత్యేక ప్రేమపై...

# ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిందే!

కడప వంటి వెనుకబడిన జిల్లాలలో భారీ ఉక్కు కర్మాగారం స్థాపించడానికి ప్రయత్నం జరగడం చాలా గొప్ప విషయం. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ముప్పయ్యేళ్ల క్రితం జరిపిన వుద్యమాన్ని, అందుకోసం ప్రాణాలొదిలిన అభాగ్యులను ఒక్కసారి జ్ఞప్తికి తెచ్చుకొంటే, ఈ ప్రయత్నం ఎంత అభినందనీయమైనదో అర్థమౌతుంది. కానీ దురదృష్టవశాత్తు బ్రహ్మణి ఉక్కు కర్మాగారం నిత్య వివాదాలలో నలిగి పోతున్నది. విమర్శల జడివానలో తడిసి పోతున్నది. ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి ఇటువంటి జగడాలంటే ఏ మాత్రం లక్ష్యం లేదు. తాననుకున్న పని చేసుకపోవడం తప్ప, ఎవరెన్ని ఆరోపణలు చేసినా పట్టించుకోక పోవడం ఆయన తత్వం. ఇప్పుడూ అదే చేస్తున్నాడాయన. ప్రతిపక్షాలు సందేహాలు లేవనెత్తుతున్నాయి; పత్రికలు ఆధారాలతో సహా అక్రమాలను ఎత్తి చూపుతున్నాయి; ముఖ్యమంత్రి మాత్రం వాటిని తాను విననట్లే, చదవనట్లే తన పని తాను చేసేస్తున్నాడు.

అన్ని పరిశ్రమల వలె దీనినీ చూసి వుంటే ఇన్ని విమర్శలు వచ్చేవి కావేమో. కడప జిల్లాకు ప్రయోజనమన్న ఆసక్తో, తన కుమారుడి భాగస్వామ్యం వుందన్న అనురక్తో తెలియదు కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీకి ఎక్కడలేని ప్రాధాన్యత ఇస్తున్నదన్న మాట నిజం. ఏక మొత్తంగా పదివేల ఎకరాల భూమి ఇచ్చేసింది. వారు అడగకుండానే, విమానాశ్రయం కట్టుకోవడానికి మరొక నాలుగు వేల ఎకరాల భూమి ఇవ్వజూపింది. అంత పెద్ద విశాఖ ఉక్కుకే మూడు వేల ఎకరాల స్థలం మిగిలిపోయి వున్నప్పుడు, హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్నే 1500 ఎకరాలలో కడుతున్నప్పుడు వీరికింత భూమి ఎందుకు అన్న ప్రశ్నకు సమాధానం చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుండి తీరుతుంది. కానీ ముఖ్య

తరువాయి 14వ పేజీలో

## కృతజ్ఞతాభి వందనములు

న్యూ ఆంధ్రా జ్యూయలరి నాణ్యతకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ మీ అందరి మన్ననలను,నమ్మిక పొందిన మేము వీటి అన్నింటికి గుర్తింపుగా జాతీయ స్థాయిలో మేము అందిస్తూన్న నాణ్యత ప్రమాణాలకు ఇండియన్ అఛీవర్స్ అవార్డ్ ఫర్ క్వాలిటీ ఎక్సలెన్స్ ను పొందగలగడం మాకు గర్వకారణం దీనంతటికి, ఖాతాదారులు మరియు శ్రేయోభిలాషులు అందించిన ప్రోత్సాహమే. వారికి మా హృదయపూర్వక కృతజ్ఞతాభి వందనములు తెలియజేస్తు-ఇదే స్పూర్తితో న్యూ ఆంధ్రా జ్యూయలరి ఆభరణములు ఇప్పటికి మరియు ఎప్పటికి మా ఖాతదారుల మనస్సులలో ఉండిపోవలని మా ఆకాంక్ష.

నెల్లూరు లోనే మొట్టమొదటి మరియు ఎకైక భారత ప్రభుత్వంచే సర్టిఫై చేయబడిన 100% 916 హాల్‌మార్క్ జ్యూయలరి షోరూం.




న్యూఆంధ్రా జ్యూయలరి (నాజ్ గ్రూప్) మేనేజింగ్ డైరక్టర్ "శ్రీ లలిత్‌జైన్" గారికి న్యూఢిల్లి లో "జాతీయ అవార్డు " ప్రదానం చేస్తున్నశుభసందర్భం

జులై 11-07 నుండి నెల్లూరు లో మొట్టమొదటి సారిగా న్యూ ఆంధ్రా జ్యూయలరితో నక్షత్ర మరియు నాజ్ డైమండ్ జ్యూయలరి మేలు కలయికచే గొప్ప ఎగ్జిబిషన్. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన డిజైనర్లచే సృష్టించబడిన ఆకర్షణీయమైన డైమండ్ మరియు డిజైనర్ జ్యూయలరి ఎగ్జిబిషన్ ప్రారంభిస్తున్నాము.

ఆంధ్రా లోనే మొట్టమొదటి గోల్డ్ ఫ్యాక్టరి ఔట్‌లెట్ లో ఫ్యాక్టరి నుండి నేరుగా ఫ్యాక్టరి ధరలకే 100% 916 హాల్‌మార్క్ చేయబడిన ఆభరణములు అందిస్తున్న ఎకైక సంస్థ

## న్యూ ఆంధ్రా జ్యూయలరి

మండపాల వీధి,నెల్లూరు. ఫోన్ : 2331123,2331323,2302073

# నెల్లూరు ముచ్చట్లు

[illegible]

## హోంమంత్రి రాక

రాష్ట్ర హోంశాఖా మంత్రి కె.జానా రెడ్డి 27తేది జిల్లాలో పర్యటించారు. వెంకటగిరి తొమ్మిదవ పోలీసు బెటాలియన్‌ను సందర్శించారు. ఈ బెటాలియన్‌ను ఫుల్ బెటాలియన్ చేస్తానన్నారు. ఇక్కడ కొత్తగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. అనంతరం నెల్లూరు వచ్చిన ఆయన చెముడుగుంట వద్ద నిర్మించిన కేంద్ర కారాగార భవనానికి శంకుస్థాపించారు. జిల్లా పోలీసు శిక్షణా కళాశాలలో సమావేశ మందిరాన్ని ప్రారంభించి కానిస్టేబుళ్లతో ముచ్చటించారు. అక్కడ నుంచి పోలీసు ఆఫీసుకు పడమరగా కట్టిన వాహనాల షెడ్డు ప్రారంభించి, జడ్పీ ఛైర్మన్ గోవర్ధనరెడ్డి ఇంటికి విందుకు వెళ్లారు. విశ్రాంతి తీసుకున్న అనంతరం పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో కొత్తగా కట్టిన పోలీసు సమావేశ మందిరంలో జిల్లాలో శాంతిభద్రతలపై సమీక్ష జరిపారు. ఆనం సోదరులు ఎసి సెంటర్‌లో ఆర్భాటంగా ఏర్పాటు చేయతలపెట్టిన బహిరంగ సభకు వరుణుడు ఆటంకం కల్గించినట్లున్నాడు. దీంతో గతంలో సిఎం చెప్పినట్లు ఇంది రాభవన్‌లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడి చార్మినార్ ఎక్స్‌ప్రెస్ ఎక్కి రాజధాని వెళ్లారు. హోంమంత్రి పర్యటనను పురస్కరించుకొని పోలీసులు నగరంలో దడబడలు సృష్టించారు.

## బిజెపి ఆగం

నెల్లూరులో ఇంటి స్థలాలు లేని పేదలపై ఒక్కసారిగా అన్ని పార్టీలకు ప్రేమ పుట్టుకొచ్చింది. ఈ వ్యవహారమై ముందు నుంచీ స్పీడుగా వున్న సిపిఎం ధాటికి, సూపర్‌రేంజర్ నెల్లూరు ఎమ్మెల్యే వివేకానందరెడ్డి కూడా ఢమేల్‌మన్నారు. అటువంటిది పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలంటూ బిజెపి నేతృత్వంలో ఆలస్యంగా 27తేది నగరంలో ధర్నా చేశారు. కాస్త క్లాసికల్ టచ్ ఇవ్వాలని కాబోలు తమ వినతి పత్రాలు స్వీకరించను డిఆర్వో రాలేదని కలెక్టరేట్‌లోని పూలతొట్లు పగులగొట్టి కిష్కింధకాండను గుర్తుకు తెచ్చారు బిజెపి కార్యకర్తలు. భూపోరాటాల్లో తమకు బద్ధశత్రువైన సిపిఎంతో కూడా కలిసి పోల్గొంటామని నెల్లూరు బిజెపి నాయకులు స్నేహ హస్తం సాచారు.

తమపై లాఠీచార్జీ చేయమని బిజెపి నాయకులు ప్రాధేయపడినా సామాన్యుల వీపులు సాపు చేసే కళ బాగా అబ్బిన వన్‌టౌన్ ఎస్ఐ చెంచుబాబు వెనక్కు తగ్గారు. బహుశా ఎమ్మెల్యే వివేకానందరెడ్డి నుంచి ఫోనొచ్చినట్లు లేదాయనకు. కలెక్టరేట్ ముఖద్వారం గోడలెక్కి మాట్లాడడం; బిజెపి లాంటి పార్టీ నేతలు చేయాల్సిన పనేనా?

## పోలీసులపై ఫిర్యాదు

నెల్లూరు సెంట్రల్ జైలు నుంచి ఖైదీలను కోర్టుకు, ఆస్పత్రికి తీసుకెళ్తున్న ఎస్కార్ట్ పోలీసులు ఖైదీల వద్ద ముడుపులు తీసుకొని నిర్లక్ష్యం వహిస్తున్నారని జైలు సూపరింటెండెంట్ నారాయణరెడ్డి, ఎస్పీ లక్ష్మిరెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ ఏడాది ముగ్గురు ఖైదీలు పరారై పోవడానికి ఎస్కార్ట్ పోలీసుల వైఖరే కారణమని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆస్పత్రిలో చికిత్స కోసం వెళ్లిన ఖైదీల వద్ద ముడుపులు తీసుకొని బేడీలు వేయకుండా వదిలేస్తున్నారు. కోర్టుకు తీసుకెళ్లిన ఖైదీలను షికార్లు తిప్పి సాయంత్రం ఐదు గంటలకు తిరిగి జైలుకు తీసుకొస్తున్నట్లు తన ఫిర్యాదులో విశదీకరించారు. జైలు సూపరింటెండెంట్ ఫిర్యాదుకు ఖంగుతిన్న ఎస్పీ వెంటనే ఎస్కార్ట్ పోలీసు సిబ్బందిని సమావేశపర్చి చీవాట్లు పెట్టారు. దొంగతనాలు, హత్య కేసుల్లో ముద్దాయిలైన ఖైదీలను జైలు నుంచి కోర్టుకు తీసుకెళ్లేందుకు చురుకుగా వుండే యువ కానిస్టేబుళ్లకు డ్యూటీ వేయాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## పిల్ల దొంగల్ని పట్టించిన ప్రజలు!

నెల్లూరు నగరంలో 10లక్షల రూపాయలకు పైగా విలువ చేసే బంగారు నగలను దొంగిలించి, వాటిని అమ్మి జల్సా చేస్తుండిన పిల్ల దొంగలను ప్రజలిచ్చిన సమాచారం మేరకు క్రైం పోలీసులు అరెస్ట్ చేశారు. కుక్కలగుంటకు చెందిన నాగరాజు, సుబ్బారావు, అశ్రీను చిల్లర దొంగతనాలు చేసే వారు. ఇటీవల ఓ ఇంట్లో కోజాయి వైపు దొంగిలించడానికి వెళ్లిన వీరికి ఏకంగా 10 లక్షల రూపాయల బంగారు నగల బ్యాగ్ కొట్టేసే ఛాన్స్ దక్కింది. రోజా పది, ఇరవై వేల రూపాయల నగలు అమ్మి ఆ డబ్బుతో మిత్రులను మురళీ కృష్ణ, అమరావతి హోటళ్లకు తీసుకెళ్లి బిర్యానీలు పెట్టించడంతో చుట్టుపక్కల వాళ్లు పోలీసులకు సమాచారం అందించారు. వారు వీరిని తీసుకెళ్లి తమదైన పద్ధతుల్లో విచారించే సరికి నేరం ఒప్పుకొన్నారు.

## స్వర్ణభారత్ ట్రస్ట్‌లో ఎల్వీ ప్రసాద్ ఐ సెంటర్

వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్‌లోని డాక్టర్ బివిరావు స్మారక ఆస్పత్రిలో ఎల్వీ ప్రసాద్ ఐ సెంటర్‌ను 1తేది ఇండియన్ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ పి.సి.కేశవన్‌కుట్టి నాయర్ ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా జరిగే సభకు బిజెపి జాతీయ నేత వెంకయ్యనాయుడు అధ్యక్షత వహిస్తారు. డాక్టర్లు బిఎన్ రావు, కాకర్ల సుబ్బారావు, గ్లోబల్ హాస్పిటల్ రవీంద్రనాథ్, మెడ్విన్ రమేష్‌బాబు, కామినేని శశిధర్, బొల్లినేని భాస్కరరావు, విజయా హాస్పిటల్ విజయ్‌కుమార్, సి.రాజశేఖర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రవిచంద్ర అతిథులుగా విచ్చేస్తారు.

## సోమశిలలో నీళ్లు

జిల్లాలో చెప్పుకోతగ్గ వర్షాలు లేక పోయినా కర్నూలు, కడప జిల్లాల్లో అల్ప పీడనం మూలంగా కురిసిన భారీ వర్షాలకు సోమశిలకు ఏకమొత్తంగా 35 టిఎంసిల నీళ్లు వచ్చి చేరాయి. వర్షాలు పడే సీజన్ కంటే ముందు జిల్లాలో వ్యవసాయానికి యిన్ని నీళ్లు వచ్చి చేరడం రైతుల పంట పండినట్లేనవాలి. ఈ యేడాది రెండుకార్లు దిగులు లేకుండా పండించుకోవచ్చు.

## వెంగమాంబ బ్రహ్మోత్సవాలు

దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలో వెలసిన వెంగమాంబ బ్రహ్మోత్సవాలు జులై ఒకటి నుంచి 5వ తేది వరకు జరుగుతాయి. ఒకటో తేది నిలుపు, 2తేది సంతానం లేనివారు వరపడుట, 3తేది గ్రామోత్సవం, 4తేది

తరువాయి 14వ పేజీలో

శుభాకాంక్షలు
శివప్రియ హోటల్ A/c
19వ వార్షికోత్సవం సందర్భంగా
చెరుకుపల్లి పిచ్చిరెడ్డి గారికి,
చెరుకుపల్లి నారాయణరెడ్డి గారికి
శుభాకాంక్షలు తెలుపుతూ....
మీ
ఎం.సుబ్బారెడ్డి
శివప్రియ ఫాస్ట్ ఫుడ్స్
నెల్లూరు

అమ్మ ఆక్షన్‌సేల్ వారి అనుబంధ సంస్థ
అమ్మ ఫర్నిచర్స్
రాఘవ సినీ కాంప్లెక్స్ రోడ్, నెల్లూరు.
ఫోన్: 2325855, సెల్:98494 95615
A House of life style Furniture.
Imported ఫర్నీచర్స్ & A to Z
గృహోపకరణ వస్తువులు అమ్మబడును.
ఫైనాన్స్ సదుపాయం కలదు.
All Credit Cards accepted

బంగారం స్పెషల్ ఆఫర్
BIS 916 హాల్‌మార్క్
బంగారు ఆభరణములపై
సవరకు రూ.400 తగ్గింపు
గ్రాముకు రూ.50 తగ్గింపు
డైమండ్స్‌పై 7% తగ్గింపు.
గోల్డ్ ప్యాలెస్
మండపాలవీధి, నెల్లూరు.
ఫోన్ : 2331133, 2327611
ఈ అవకాశం [illegible] తేది నుండి 30వ తేది వరకు మాత్రమే

శ్రీ సింహపురి E.M. హైస్కూల్
(Recognised by the Govt. of A.P)
వేదాయపాళెం and Opp: Telugu Ganga Colony
పొదలకూరు రోడ్డు, నెల్లూరు - 4.
Classes from L.K.G. to X

# శ్రద్ధాంజలి

నీ నిండైన చిరునవ్వు, స్వచ్ఛమైన ప్రేమాభిమానాలు మాకు శాశ్వతంగా దూరమయ్యాయన్న నిజాన్ని జీర్ణించుకోలేక పోతున్నాము.

పవిత్రమైన నీ ఆత్మకు శాంతిని ప్రసాదించమని భగవంతుని వేడుకుంటూ... అశ్రునయనాలతో



గనిపినేని వెంకటేశ్వర్లు నాయుడు
జననం: 1956
మరణం : 15.06.2007

అన్నలు
గనిపినేని పిచ్చయ్య నాయుడు
గనిపినేని ప్రసాదు నాయుడు
తమ్ముడు
గనిపినేని నాగేశ్వరరావు
(బుజ్జయ్య నాయుడు)

### అయోమయంలో జిల్లా ఎమ్మెల్యేలు...

# తృతీయ ఫ్రంట్ కీలక సమావేశం!

జిల్లా రాజకీయాలలో తామే పాత్ర పోషించాలో అర్థంకాక అయోమయంలో పడిపోతున్నారు ఒక వర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు. కేంద్రమంత్రిణి పనబాక లక్ష్మి కూడా వీరితో కలిసి వుండడం విశేషం. నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ ఒక్కటి మంత్రిణిగా వున్నంత కాలం, వీరికి ఈ చీకాకు లేదు. ఆమెను వ్యతిరేకించడమనే ఏక సూత్రం కార్యక్రమం క్రింద జిల్లాలోని ఎమ్మెల్యేలందరినీ ఒక జట్టుగా నడిపించేవారు పనబాక. ఆనం రామనారాయణరెడ్డికి మంత్రిత్వం వచ్చిన తర్వాత పరిస్థితి మారిపోయింది. తమ లక్ష్యం నెరవేరడంతో, ఆనం సోదరులు అప్పటి వరకు ప్రదర్శించిన అహంకారాన్ని, పెంచుకున్న నోటి పొగరును ప్రక్కన పెట్టి, అం

**ముహూర్తం జూలై 2తేది**

దరికీ మంచిగా వున్నట్లుగా నటించే విద్య నేర్చుకున్నారు. ఆ అందరిలో నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ కూడా వుండడం గమనార్హం. ఇది పనబాకకు ఒంటి మీద తేళ్ళు జెర్రులు పాకిన అనుభూతి కల్గిస్తున్నది. జిల్లా రాజకీయాలలో నేదురుమల్లి జనార్ధనరెడ్డి పెత్తనాన్ని నిర్మూలించి, ఆ స్థానంలో తాను నాయకురాలిగా ఎదగాలన్నది ఆమె అభిలాష. ఇంతకాలం దానికి తలఊపిన ఆనం సోదర ద్వయం వున్నట్లుండి ప్లేటు మార్చి, కొత్త రాగాలాపన ఎత్తుకోవడం ఆమెకు సుతరామూ అంగీకారం కావడం లేదు.

సర్వేపల్లి ఎమ్మెల్యే ఆదాల ప్రభాకర రెడ్డి కూడా ఇంచుమించు ఇదే అభిప్రాయంతో కన్పించారు మొదట, మొదట. తనను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తే కనీసం సానుభూతి కూడా వ్యక్తం చేయలేదని ఆనం వారి మీద కారాలు మిరియాలు నూరుతుండినాడు కూడా. అయితే ఆనం వివేకానందరెడ్డి ఆయన్ను వ్యక్తిగతంగా కలిసి, వినయ మంత్రం పఠించడంతో ఆ కోపం కొంత చల్లారినట్లుంది. సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యాన్ని కూడా ఇట్లనే మచ్చిక చేసుకున్నట్లున్నారు ఆనం వారు.

అయితే సుబ్రహ్మణ్యం ఇప్పుడు సాధారణ ఎమ్మెల్యే కాదు. రాష్ట్రంలో సంచలనం రేకెత్తిస్తున్న ఎస్సీ వర్గీకరణ అంశంలో తలదూర్చడం ద్వారా ఎస్సీ నాయకుడిగా ఎదిగాడు. మాల వర్గం మంత్రులను, ఎమ్మెల్యేలను తన ఇంటికి

తరువ 14వ పేజీలో

## కోపమంతా కెకె పైనే!

నెల్లూరు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పాత ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు కోటేశ్వరరెడ్డి నియామకం, జిల్లా రాజకీయాలపై నేదురుమల్లి జనార్ధనరెడ్డి పట్టును మరొకసారి నిరూపించింది. ఢిల్లీ స్థాయిలో పావులు కదిపి, ఈ ఉత్తర్వు తెల్పారాయన. ఈ పదవి కోసం కొత్త మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కార్పొరేటర్ ముద్దా షాలిని పతిదేముడు బర్నాబాస్‌ను ప్రతిపాదించారు. కేంద్రమంత్రిణి పనబాక లక్ష్మి – అనికేపల్లి మాజీ సర్పంచ్ రాజాయాదవ్ పేరు చెప్పారు. పిసిసి అధ్యక్షుడు కె.కేశవరావు, రాజాయాదవ్‌కు ఉత్తర్వు వచ్చి తీరుతుందని నమ్మకంగా చెప్పారట. అందువల్ల తాను ఢిల్లీలో తన పలుకుబడి వాడలేదని; ఆయన మాట నమ్మి ఆదమరచి వుండడం వల్లనే జనార్ధనరెడ్డి తన మనిషికి ఉత్తర్వు ఇప్పించి, తనను దెబ్బ కొట్టాడని ఆవేదన చెందుతున్నారు పనబాక. తనను కెకె మోసం చేశాడన్నది ఆమె కోపం. తనతో కలిసి వుండి, తనను విప్లవ నాయకురాలిగా కీర్తించిన ఆనం సోదరులు తనకు మాట మాత్రం చెప్పకుండా జనార్ధనరెడ్డితో సంధి కుర్చుకుని, తమ అభ్యర్థిని నగర అధ్యక్షతకు మార్పించుకోవడం కూడా ఆమెలో క్రోధం కల్గిస్తున్నది. కానీ చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకుని లాభమేమిటి? ఎంత కోపం ప్రదర్శించినా జరిగిపోయిన నియామకాలను మార్చలేరు కదా?


నెల్లూరులో మొట్టమొదటి సారిగా డైమండ్ ఆభరణాలు ప్రదర్శన మరియు అమ్మకం




CMRలో కొనుగోలు చేసిన ప్రతి ఆభరణం అపురూపమైనది. భారత ప్రభుత్వముచే హాల్‌మార్క్ ముద్రవేయబడింది. మీ ఆభరణాలను నికర తూకంతో మార్చిడి లేక నగదు పొందవచ్చు. నమ్మకం ఎప్పటికీ వజ్రంలా నిలబడి వుండేది ఒక్క CMRలోనే.

A.P.లో ప్రథమంగా 100% 91.6 బంగారు ఆభరణాలను ప్రవేశపెట్టి BIS హాల్‌మార్క్ పొందిన సంస్థ.

NAKSHATRA DIAMONDS | asmi Collections | Ace | D'damas Gold

CHANDANA BROS CMR EXCLUSIVE Silks & Jewels AMPLE PARKING
చందన ప్రక్కన, నెల్లూరు



హార్థిక శుభాకాంక్షలు

మా మిత్రుడు ప్రముఖ హృదయకోశ వ్యాధి నిపుణుడు

డా॥ పి.మురళీశంకర్‌రెడ్డి గారు

పొగతోట నందు అనసూయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌ను ప్రారంభించిన శుభసందర్భంగా వారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

డా॥ డి.నారాయణరెడ్డి, M DS., డా॥ డి.లలిత, BDS., MDS.,

DNR అడ్వాన్స్‌డ్ డెంటల్ హాస్పిటల్

వెంకటరమణహోటల్ ప్రక్కవీధి, మానసా ప్లాజా, పొగతోట, నెల్లూరు. ఫోన్: 2301346



# ఆహ్వానం

స్వర్ణభారత్ ట్రస్ట్
వెంకటాచలం, నెల్లూరు జిల్లా
ఫోన్ : 0861-2383504, 05

LVPEI
ఎల్.వి.ప్రసాద్ 'ఐ' ఇన్‌స్టిట్యూట్

గ్రామీణ యువతకు కంప్యూటర్, స్వయం ఉపాధి శిక్షణ , రైతులు, మహిళలకు శిక్షణ, ప్రజా మందిరం, పెద్దల ఆశ్రమం, బ్రిడ్జి స్కూలు లాంటి ఎన్నో సేవా కార్యక్రమాలకు తోడు దంత వైద్యశాల, గ్రామీణ ఆరోగ్య కేంద్రం ద్వారా అధునాతన మల్టీ స్పెషాలిటీ వైద్యసేవలను జిల్లా ప్రజానీకానికి ఉచితంగా అందజేస్తూ, మండవ ఫౌండేషన్‌తో కలిసి పశు వైద్యశాల సేవలను, ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ ద్వారా హృద్రోగ పరీక్షల నుండి - మధుమేహ పరీక్షల వరకు, క్యాన్సర్ నుండి - గ్రహణం మొర్రి వరకు... వివిధ విభాగాలలో పట్టణాలకే పరిమితమైన అరుదైన వైద్యసేవలను జిల్లా మారుమూల ప్రాంతాలకు అందిస్తున్న స్వర్ణభారత్
నేత్రవైద్యంలో అంతర్జాతీయ ఖ్యాతిగడించి వేలాది మందికి కంటిచూపు కల్పిస్తున్న ఎల్.వి. ప్రసాద్ 'ఐ' ఇన్‌స్టిట్యూట్ సేవలను రాజధాని నుండి మన జిల్లాకు అందించడం
సేవా కార్యక్రమాలలో మరొక మైలురాయి

## స్వర్ణ భారత్ - ఎల్.వి. ప్రసాద్ నేత్ర కేంద్రం

( డాక్టర్ బి.వి.రావు) - ఉత్తరాదేవి వైద్యశాల ఆవరణలో )

**ప్రారంభోత్సవం - జూలై 1, 2007, ఉ॥ 10 గం॥లకు**

ప్రారంభకులు
డాక్టర్ పి.సి. కేశవన్ కుట్టి నాయర్
చైర్మన్, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా



అధ్యక్షులు
శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు
చైర్మన్, పిటీషన్స్ కమిటీ (రాజ్యసభ)

గౌరవ అతిథి
శ్రీ ఎం. రవిచంద్ర IAS.,
జిల్లా కలెక్టర్, నెల్లూరు

ముఖ్య అతిథి
డాక్టర్ జి.ఎన్. రావు
వ్యవస్థాపక అధ్యక్షులు, ఎల్.వి.పి.ఇ.ఐ.,

విశిష్ట అతిథి
డాక్టర్ కాకర్ల సుబ్బారావు
మాజీ డైరెక్టర్, నిమ్స్

గౌరవ అతిథి
శ్రీ పి. రాంబాబు
మేనేజింగ్ డైరెక్టర్, EID Parry, చెన్నై

ఆత్మీయ అతిథులు
డాక్టర్ బి. రవీంద్రనాథ్ — గ్లోబల్ హాస్పిటల్స్
డాక్టర్ బి. రమేష్ బాబు — మెడిసిస్ హాస్పిటల్స్
డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ — అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ హిందీ అకాడమి
డాక్టర్ బి. భాస్కరరావు — కిమ్స్, హైదరాబాద్
డాక్టర్ కె. శశిధర్ — కామినేని హాస్పిటల్స్
డాక్టర్ పి. రాజశేఖర రెడ్డి — విజయా హాస్పిటల్స్
డాక్టర్ విజయ కుమార్ — విజయా హాస్పిటల్స్

ప్రారంభ గీతాలాపన
డాక్టర్ గజల్ శ్రీనివాస్




# మెడికల్ షాపుల్లో బ్రౌన్ షుగర్

రోగులకు అవసరమైన మందులను విక్రయించాల్సిన మెడికల్ షాపుల్లో అత్యంత ప్రమాదకరమైన బ్రౌన్‌షుగర్ విక్రయాలు జరుగుతున్నాయి. మెడికల్ షాపులను నిత్యం తనిఖీలు చేయాల్సిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్ మందుల షాపుల నిర్వాహకులు ప్రతినెలా సమర్పించే మామూళ్ల తీసుకుని ఈ షాపుల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. దీని ఫలితంగా మాదకద్రవ్యాల విక్రయాలు గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్నాయి. బ్రౌన్‌షుగర్, గంజాయి, హెరాయిన్ వంటి మాదకద్రవ్యాల విక్రయాలపై నిఘా పెట్టాల్సిన ఎక్సైజ్ శాఖ కూడా మామూళ్ల మత్తులో జోగుతుంది. గుట్టుచప్పుడు కాకుండా విక్రయిస్తున్న బ్రౌన్‌షుగర్‌ను వాడుతున్న యువకులు దీనికి బానిసలవుతున్నారు.

నెల్లూరు వేదాయపాళెం సెంటర్‌లోని ఆదిత్య మెడికల్ షాపులో బ్రౌన్ షుగర్ విక్రయం చాలా రోజులుగా కొనసాగుతుంది. ఈ షాపులో బ్రౌన్ షుగర్ విక్రయం గురించి కొందరు స్థానికులు ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందించినా చర్యలు తీసుకోలేదు. ఎందుకంటే సమాచారం అందుకున్న ఎక్సైజ్ కానిస్టేబుళ్ల పైఅధికారులకు విషయం తెలియజేయలేదు. ఇద్దరు ఎక్సైజ్ కానిస్టేబుళ్ల వెంటనే వేదాయపాళెం సెంటర్లో వున్న మెడికల్‌షాపు వద్దకు వెళ్లి బ్రౌన్ షుగర్‌ను విక్రయిస్తున్నారా? లేదా అని తనిఖీలు చేయకుండా 25వేల రూపాయలు వసూలు చేసుకున్నారు. ఎక్సైజ్ పోలీసులకు మామూళ్ల ఇచ్చామన్న ధీమాతో తిరిగి విక్రయాలు జోరందుకొన్నాయి.

కొరవ 14వ పేజీలో



# పాపం.... రాజ్యలక్ష్మమ్మ

'మూర్ఖులచే ప్రశంసలు పొందడం కన్నా, బుద్ధిమంతులచే తిట్లు తినడం మిన్న' అని మహిళా మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ తలపోసినట్లున్నారు. తాను చదువుల మంత్రిగా వున్నప్పుడు జిల్లాలో ఆనం సోదరులు మినహా ప్రతిపక్ష పార్టీలు ఆమెను పల్లెత్తు మాట అనలేదు. అటువంటి రాజ్యలక్ష్మమ్మను గత వారం సిపిఎం జిల్లా కార్యదర్శి, సంస్కారి టిపి భానురాజు నోరార తిట్టారు. అంతటితో సరిపెట్టుకోకుండా గాంధీబొమ్మ సెంటర్‌లో ఆమె దిష్టిబొమ్మను తగులబెట్టగా, ఐద్వా నాయకులు మెటికలు విరిచారు. ఈ గందరగోళానికి కారణం హైదరాబాద్‌లో ఇళ్లమంత్రి బొత్స సత్యనారాయణతో కలసి పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్న రాజ్యలక్ష్మమ్మ నెల్లూరులో మార్క్సిస్టులు పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని ఒక్కొక్కరి వద్ద వెయ్యి రూపాయలు దండారని నోరు జారేశారు. ఈ వ్యవహారంలో పీకల్లోతు మునిగి, ఎమ్మెల్యే వివేకా ప్రోద్భలంతో లాఠీ దెబ్బలు తిన్న కాలంలో మంత్రి నోటి మాటలు ఎర్రదండుకు పుండ్లపై ఎర్రకారం పూసినట్లయ్యింది. కామ్రేడ్ల తిట్ల దండకం పుణ్యాన అయినా రాజ్యలక్ష్మమ్మ తన ధోరణి మార్చుకొంటారేమో చూద్దాం!



# పోలీసులే దురాక్రమిస్తే ఎలా?

పోలీసులు ఏ పని చేసినా న్యాయం, ధర్మంతో పాటు చట్ట సమ్మతంగా కూడా వుండాలి. కాని పై ఫోటోలో కనపడుతున్న ప్రహరీ గోడను కట్టింది నీతి తప్పి వక్రమార్గాన నడుస్తున్న నెల్లూరు పోలీసులు. తమతోపాటు అందరికీ నీతి వాక్యాలు బోధిస్తుండే రాష్ట్ర హోం శాఖా మంత్రి కుందూరు జానారెడ్డిని కూడా నెల్లూరు పోలీసులు దారి తప్పేలా చేశారు. సాక్షాత్తూ.... జిల్లా పోలీసు కార్యాలయానికి పడమరగా తమ శాఖకు సంబంధించిన వాహనాలు పెట్టుకొనేందుకు కట్టిన షెడ్డు ప్రహరీగోడను రోడ్లు, భవనాల శాఖకు సంబంధించిన పదడుగుల స్థలం దురాక్రమించి కట్టారు. ఈ షెడ్డు ఆనుకొనే వున్న డికెడబ్ల్యు మహిళా కళాశాల ప్రహరీగోడను చూస్తే పోలీసులు ఎంత మేరకు దురాక్రమించిందీ ఎవరు వివరించి చెప్పనవసరం లేకుండా తెలిసిపోతుంది. ఈ అక్రమ షెడ్డుకు 27తేది హోం మంత్రి చేత రిబ్బన్ కత్తిరింప జేశాం కాబట్టి ఎవరూ అడ్డు చెప్పరని పోలీసుబాస్‌లు తలపోస్తుండవచ్చు. ఈ రోడ్డులోనే ఇంతకు ముందు పోలీసు పార్కు అని కొంత మేర ఆర్‌అండ్‌బి స్థలాన్ని పోలీసు అధికారుల సంఘం ఆక్రమించింది కాబట్టి 'కొత్త అక్రమాన్ని' వారు బయట పెట్టకపోవచ్చు. అక్కడెక్కడో తొండలు కూడా గుడ్లు పెట్టని ప్రభుత్వ స్థలాన్ని గూడులేని పేదలు ఆక్రమించారని స్త్రీ, పురుష భేదం మరచి పశువులను బాదినట్లు ఫైబర్ లాఠీలతో కొట్టిన నెల్లూరు 'ఖాకీ'లను తమ వాహనాల షెడ్డు పేరుతో ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించినందుకు ఎవరు లాఠీలతో కొట్టాలి?

# రాష్ట్రపతి పదవికి ప్రతిభాపాటిల్

## ఎంపికపై మహిళానందం



మహిళలు... మహారాణులు! లేచింది... నిద్ర లేచింది... మహిళా లోకమంటూ పురుష పుంగవులంతా కీర్తించారే గాని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 60ఏళ్లయినా భారత దేశంలో అత్యున్నత పదవి అయిన రాష్ట్రపతి పీఠంపై ఇంతవరకు ఒక్క మహిళను కూర్చోనివ్వలేదు. దేశంలో పురుషుల కన్నా ఎక్కువ సంఖ్యలో మహిళలున్నా, ఇప్పుడిప్పుడే అన్ని రంగాల్లో వారంతా స్వావలంబన సాధిస్తూ, చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కావాలని అనాదిగా కోరుతున్న వారి మనోభీష్టం మాత్రం నెరవేరలేదు. ఈ తరుణంలో రాష్ట్రపతి పదవికి యుపిఎ మిత్రపక్షాల అభ్యర్థిగా రాజస్థాన్ గవర్నర్‌గా పని చేస్తున్న ప్రతిభా పాటిల్‌ను ఎంపిక చేయడం వార్తల్లోని అంశమయ్యింది. ప్రతిభా పాటిల్ అభ్యర్థిత్వం పట్ల మహిళా లోకం హర్షం వ్యక్తం చేస్తుంది. పలు మహిళా పోరాటాలకు పురుడు పోసిన సింహపురి గడ్డలోని మహిళామణులు కూడా ఈ పరిణామం పట్ల వ్యక్తం చేసిన అభిప్రాయాలు దిగువనిస్తున్నాం చదవండి...

### గర్వించ తగ్గ మహిళ



రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రతిభా పాటిల్‌ను ఎంపిక చేయడం దేశానికే శుభపరిణామం. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడిచినా ఒక మహిళను గుర్తించి అధ్యక్ష పదవికి ఎంపిక చేయడం దేశ చరిత్రలో ఇదే ప్రథమం. ఆమెను అన్ని పార్టీలు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకొని వుంటే దేశ ప్రతిష్ఠ ఎంతగానో పెరిగేది. విద్యావేత్త, రాజకీయవేత్తగా అన్ని అర్హతలున్న ప్రతిభా పాటిల్ రాష్ట్రపతిగా దేశంలోని ప్రజలందరికి న్యాయం చేయాల్సిన అవసరం వుంది. ఆ దిశగా ఆమె పని చేస్తే బాగుంటుంది.

– అరుణ, కరస్పాండెంట్, గోమతి హైస్కూల్, నెల్లూరు.

### ఇదెప్పుడో జరగాల్సింది!

రాష్ట్రపతి అభ్యర్థిగా మహిళను ఎప్పుడో ఎంపిక చేయాల్సింది. ఇప్పటికైనా మన రాజకీయ పక్షాలు స్పందించి ప్రతిభా పాటిల్‌ను ఎంపిక చేయడం దేశ రాజకీయాలలో ఒక మలుపుగా చెప్పవచ్చు. ఒక మహిళ దేశ అధ్యక్షురాలి పదవిని అధిరోహించడం మహిళలందరికీ గర్వకారణం.



–డా।। పెళ్లకూరు జయప్రద, నెల్లూరు

### అర్హత గల మహిళ

రాష్ట్రపతి అభ్యర్థిగా ఎన్నికయ్యేందుకు ప్రతిభా పాటిల్‌కు అన్ని అర్హతలున్నాయి. ఇన్ని సంవత్సరాలు పురుషులే రాష్ట్రపతి పదవులను అలంకరించారు. యుపిఎ మిత్రపక్షాలు ఇప్పుడు మహిళను రాష్ట్రపతిగా ఎంపిక చేయడం దేశ ప్రజలందరూ హర్షించదగ్గ పరిణామం.



–మాగుంట పార్వతమ్మ, ఎమ్మెల్యే, కావలి

### పార్టీలకు అతీతంగా వుండాలి!

రాష్ట్రపతి పదవికి ఎంపిక చేసిన ప్రతిభా పాటిల్ గతంలో అనేక పదవులు నిర్వహించి వాటికి పూర్తి న్యాయం చేశారు. సమాజంలో ఒక మహిళను రాష్ట్రపతి పదవికి ఎంపిక చేయడం సమంజసంగానే వుంది. రాష్ట్రపతి పదవిని చేపట్టే మహిళ పార్టీలకు అతీతంగా వుండాలి.



–దుగ్గిరాల అన్నపూర్ణమ్మ, నెల్లూరు

### మహిళకు సముచిత స్థానం

స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలు గడిచినా మహిళను రాష్ట్రపతిగా ఎన్నుకోలేదు. ఒక మహిళను రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేయడం హర్షించదగ్గ పరిణామం. ప్రస్తుతం ఎంపిక చేసిన ప్రతిభా పాటిల్‌కు రాష్ట్ర పతిగా ఎన్నికయ్యే అన్ని అర్హత లున్నాయి.



డాక్టర్ మంజుల, నెల్లూరు

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పూజతో కష్టాలు దూరం!

**ఇహము - పరము**

ప్రతి ఒక్కరూ వారి వారి గ్రహ స్థితులను అనుసరించి జీవితంలో ఒడిదుడుకులను ఎదుర్కొంటుంటారు. గ్రహాల ప్రభావం మనుషుల జీవితంపై ప్రగాఢంగా వుంటుందనేది పలువురి నమ్మకం. కష్టనష్టాలు ఎదురైనప్పుడు, గ్రహ దోషాలను ఎదుర్కొంటున్నప్పుడు ఆయా గ్రహాలకు శాంతి చేకూర్చడం, అధిదేవతలను పూజించడం, జపాలు చేయడం జరుగుతుండేది. నవగ్రహ దోషాల నివారణకు ప్రత్యేక పూజలు జరిపించడం పరిపాటి. ముఖ్యంగా అంగారక గ్రహం (కుజుడు) దోష నివారణకు సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పూజలు చేస్తుంటారు. శని గ్రహం తర్వాత శక్తివంతమైనది అంగారక గ్రహం. ఈ గ్రహదోషాల వల్ల సంతానం లేకుండా పోవడం, వివాహాది కార్యాలు జరగక ఆటంకం కలగడం, రోగపీడితులు



కావడం, ప్రమాదాలకు గురికావడం జరుగుతుంటాయని పండితుల అభిప్రాయం. అంగారక గ్రహ దోషాల నుంచి బయట పడేందుకు, చేపట్టిన కార్యక్రమాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా జరిగేందుకు సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని కొలుస్తుంటారు. షణ్ముఖుడైన స్వామిని భక్తి శ్రద్ధలతో పూజించడం వల్ల గ్రహపీడల నుంచి విముక్తి కలిగి విజయం చేకూరుతుంది. అంగారక గ్రహానికి అధిపతి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి. స్వామికి పాలాభిషేకం, జపాలు చేసినట్లయితే గ్రహ బాధలు తొలగిపోతాయి.

*ధరణీ గర్భ సంభూతం, విద్యుత్కాంతి సమప్రభమ్*
*కుమారం శక్తి హస్తం, తం మంగళమ్ ప్రణమామ్యహమ్*

ఈ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శ్లోకాన్ని పఠిస్తూ, స్వామికి ప్రీతికరమైన మంగళవారం, ఆదివారాల్లో పాలాభిషేకం చేయించినట్లయితే ఆటంకాలు, గ్రహదోషాలు తొలగుతాయని పండితులు గూడా వెంకటశేషయ్య చెబుతున్నారు. అన్ని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయాల్లో పాలాభిషేకాలను నిర్వహిస్తున్నారు. వారి వారి ఇళ్లలోనైనా ఈ అభిషేకాలను జరిపించుకోవచ్చు. నాగపడిగలు వుంచి, పాలు, టెంకాయ, ఎర్రని పూలు, ఎర్రని గుడ్డ, కందులతో కుమార స్వామికి పాలాభిషేకం జరపాలి. పూజ అనంతరం, నాగపడిగలు, కందులను దానంగా ఇవ్వాల్సి వుంటుంది. పాలాభిషేకం కాకుండా సుబ్రహ్మణ్య జపాన్ని చేస్తే గ్రహ బాధలు తొలగిపోతాయి. పై శ్లోకాన్ని ఏడువేల సార్లు జపించి దానాలు చేయాల్సి వుంటుంది.

# సినీ దర్శకుడు శేషగిరిరావు ఇక లేరు!

ఎందరో అగ్రశ్రేణి నటులను, నటీమణులను వెండితెరకు పరిచయం చేసి, వారా వెలుగులలో జగజ్జయాయమానంగా ప్రకాశిస్తున్నా, తాను మాత్రం తెరమరుగై, చెన్నై మహానగరంలో అనామకంగా జీవితం గడిపిన ప్రతిభావంతుడైన దర్శకుడు అమంచర్ల శేషగిరిరావు 15తేది కనుమూశారు. సినీ మాయాలోకంలో ఒక్కొక్కరి జీవితాలు ఎన్నెన్ని మలుపులు తిరుగుతాయో అర్థం చేసుకోవడానికి ఒక ఉదాహరణ వంటివాడు శేషగిరిరావు.

తెలుగు సినీ పరిశ్రమలో నెల్లూరు ఖ్యాతి పెంపొందింప చేసిన వారిలో శేషగిరిరావు ఒకరు. శంకర అగ్రహారంలో వుండేది వారి ఇల్లు. విఆర్ హైస్కూల్‌లో పదవ తరగతి వరకు చదివి, పై చదువుల కోసం మద్రాస్ వెళ్లారు. పచ్చయప్ప కాలేజీలో డిగ్రీ వరకు చదివినా ఆయన మనసు మాత్రం సినిమాల మీదనే వుండేది. కానీ సరైన అవకాశాలు రాలేదు. దానితో కొంతకాలం నెల్లూరు తిరిగి వచ్చి, 'జమీన్‌రైతు' సంపాదక వర్గంలో పని చేశారు. అప్పట్లో మనసు కవి ఆత్రేయ కూడా



'జమీన్‌రైతు' సిబ్బందిలో ఒకరు. ఈ స్నేహంతో తనతో పాటుగా శేషగిరిరావును కూడా సినిమా పరిశ్రమలోకి తీసుక వెళ్లాడు ఆత్రేయ. పి.పుల్లయ్య దగ్గర శిష్యరికం. అక్కినేని సినిమా వయ్యారిభామకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా అవకాశం వచ్చింది. 1963లో ఎన్టీఆర్‌తో, తన దర్శకత్వంలో పెండ్లిపిలుపు చిత్రం తీశాడు. ఆ తర్వాత చాలా తెలుగు సినిమాలకు దర్శకత్వం వహించాడు. వాటిలో ఆయన ప్రతిభ చూసిన తమిళ, కన్నడ నిర్మాతలు ఆయన్ను తమ పరిశ్రమకు తీసుక వెళ్లారు. కన్నడ కంఠీరవగా పేరొందిన రాజ్‌కుమార్‌ను హీరోగా నిలబెట్టింది అమంచర్ల కావడం విశేషం. రాజ్‌కుమార్ హీరోగా అమంచర్ల తీసిన రాజ నన్న రాజ, సంపత్కే సవాల్ చిత్రాలు కర్ణాటకలో 25 కేంద్రాలలో 25 వారాల పాటు ఆడి చరిత్ర సృష్టించాయి. కన్నడంలో ఆయన 43 సినిమాలకు దర్శకత్వం వహించాడు. తెలుగులో దాసరి నారాయణరావును

కొరవ 14వ పేజీలో



Registered : RN 1156 / 57 No. PLG / NL / 9 - 8 / 06


# బ్రహ్మోత్సవ ఆహ్వానం






నెల్లూరు జిల్లా దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలో వెలిసిన

## శ్రీ వెంగమాంబ పేరంటాలు దేవస్థానం

భక్తులు కోరిన కోర్కెలు తీర్చుతూ నమ్మిన వారి కొంగు బంగారమై విరాజిల్లుతున్నది.

### బ్రహ్మోత్సవ కార్యక్రమాలు

| | |
|---|---|
| 1.7.2007 ఆదివారం | నిలుపు, సంతానం లేనివారు వరపడుట |
| 2.7.2007 సోమవారం | గ్రామ ఉత్సవం, సంతానం లేనివారు వరపడుట |
| 3.7.2007 మంగళవారం | గ్రామ ఉత్సవం |
| 4.7.2007 బుధవారం | పసుపు, కుంకుమ ఉత్సవం (పగలు)<br>ప్రధాన ఉత్సవం మరియు సాంస్కృతి కార్యక్రమాలు (రాత్రి) |
| 5.7.2007 గురువారం | బండ్లు, పొంగళ్ళు, బండ లాగు పందెము |

ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా ఘనంగా జరిగే బ్రహ్మోత్సవాలకు భారీగా భక్తులు తరలివచ్చి పేరంటాలు తల్లిని దర్శించి, ఆ తల్లి కృపకు పాత్రులు కాగలరని మనస్ఫూర్తిగా కోరుకుంటూ...

శ్రీ వెంగమాంబ పేరంటాలు బ్రహ్మోత్సవ శుభాకాంక్షలతో

ఎల్లప్పుడూ తల్లి సేవలో...


మాదాల తిమ్మయ్య

**పేరంటాలు వెంగమాంబ ట్రస్ట్**

**మాదాల రాములమ్మ మెమోరియల్ ట్రస్ట్**


మాదాల జానకిరాం

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.